పత్రికా ప్రకటన-1

# పారిశుద్ధ్య కార్యక్రమాలలో స్వచ్ఛత ప్రతిబింబించాలి

**- కమిషనర్ హరినారాయణన్**

**విశాఖపట్నం, అక్టోబర్ 10:** జివిఎంసి పరిధిలో నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలలో స్వచ్ఛత ప్రతిబింబించేలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా కమిషనర్ నగరంలోని ప్రధాన రహదారులు, ఎయిర్‌పోర్టు, షీలానగర్, ఆర్.కె.బీచ్, ఎ.యు ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ విశాఖతోనే ఆరోగ్య విశాఖ సాధన లక్ష్యంగా పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ విశాఖ సాధనకు చేస్తున్న కృషిని అభినందించారు. తరచూ దేశ విదేశ ప్రతినిధులు, పర్యాటకులు వి.ఐ.పిలు విశాఖను సందర్శిస్తున్నందున స్వచ్ఛత విషయంలో రాజీ పడవద్దని అభిలషించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ బాపిరాజు, పి.నల్లన్నయ్య, ఎన్.శివాజీలతోపాటు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- పౌర సమాచారాల అధికారి**

---

పత్రికా ప్రకటన-2

# డయల్ యువర్ కమిషనర్‌కు 5 ఫిర్యాదులు

**- కమిషనర్ హరినారాయణన్**

**విశాఖపట్నం, అక్టోబర్ 10:** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10-30 గంటల నుండి 11-30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 5 ఫిర్యాదులు వచ్చినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఫిర్యదులను ఎడిసి (ఫైనాన్స్) ఎస్.ఎస్.వర్మ స్వీకరించారు. ఫిర్యాదులపై క్షేత్ర పర్యటన నిర్వహించి మూడు రోజులలో పరిష్కరించాలని ఆ ప్రకటనలో కోరారు. జోన్-1కు 1, జోన్-2కు 2, జోన్-3కు 1, జోన్6కు 1 ఫిర్యాదు వచ్చినట్లు వివరించారు.

**- పౌర సమాచారాల అధికారి**

---

పత్రికా ప్రకటన-3

# జివిఎంసి గ్రీవెన్స్‌కు 30 ఫిర్యాదులు

**- కమిషనర్ హరినారాయణన్**

**విశాఖపట్నం, అక్టోబర్ 10:** ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు 30 ఫిర్యాదులు వచ్చినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కమిషనర్‌కు 3, జోన్-1కి 10, జోన్2కు 2, జోన్-4కు 2, జోన్5కు 13 ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు. ఫిర్యాదులను క్షేత్ర పర్యటన జరిపి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఎడిసి (జెన్) జి.వి.వి.ఎస్. మూర్తి గ్రీవెన్స్‌ను స్వీకరించారు.

**- పౌర సమాచారాల అధికారి**